క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల పరిశీలన



మల్హర్: మండలంలోని తాడిచర్ల వెల్మలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు సెంటర్‌లో ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు, ప్రభుత్వ నింబంధనలు పాటించాలని సూచించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి కురిసిన వర్షం కారణంగా తడిన ధాన్యం కుప్పలను ఆరబోసుకోవాలని వివరించారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి నాయ్యం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అకాల వర్షం.. అపార నష్టం

కాటారం: మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షం రైతులను నిండా ముంచింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షార్పణం అయింది. రైతులు ముందస్తుగా ధాన్యం కుప్పలపై టార్ఫలిన్లు, పరదాలు కప్పినప్పటికీ ఫలితం లేదు. కొత్తపల్లితో పాటు పలు కొనుగోలు కేంద్రాల్లో వరద నీటికి ధాన్యం కొట్టుకుపోయింది. సోమవారం ఉష్ణోగ్రతలు పెరగడంతో రైతులు తడిసిన ధాన్యం ఆరబెట్టుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు డైరెక్టర్లు పలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, శివమార్కండేయ ఆలయంలో ఏకాదశ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం నాల్గోరోజు వైభవంగా ముగిశాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గాసాయి శర్మ, ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్‌శర్మ, సాయిరాజేష్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య షష్టి సుదర్శన హోమం, చండీహోమం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, చక్రస్నానం కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాశ్ దంపతులు పండిత సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, ఆలయ అర్చకులు మార్త రాజ్‌కుమార్, తాటి రమేశ్, చిందం కర్ణాకర్, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, భక్తులు పాల్గొన్నారు.

స్వల్ప ఘర్షణలు

రేగొండ: మండలంలోని భాగిర్తిపేట పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ఓటింగ్ హాల్‌లోకి పంపించే క్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్సై రవికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని గొడవ సద్దుమణిగేలా చర్యలు చేపట్టారు.

అంకుషాపూర్‌లో..

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ పోలింగ్ కేంద్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఓటర్లకు పార్టీ కార్యకర్తలు బహిరంగంగానే ప్రచారం వలే పార్టీ గుర్తుకు ఓటు వేయాలని సూచించగా గొడవకు దారి తీసింది. స్థానికులు నచ్చజెప్పడంతో సద్దుమనిగింది.

విద్యుదాఘాతంతో గేదెల మృతి

కాటారం: విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని రేగులగూడెం, మేడిపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగులగూడెంకు చెందిన పిట్టల మహేశ్ రెండు గేదెలు, మేడిపల్లిలో ఓ రైతుకు చెందిన గేదె పశుగ్రాసం నిమిత్తం గ్రామ శివారులోని పొలాల్లోకి వెళ్లాయి. విద్యుత్ వైర్లు తెగిపడి ఉండటంతో ప్రమాదవశాత్తు వాటికి తాగిలి షాక్‌తో మృతి చెందాయి. ఒక్కో గేదె విలువ రూ.30 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.

టేకుమట్ల: పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



గణపురం మండలం చెల్పూరులో ..



మహాముత్తారం: నిమ్మగూడెంలో..



భూపాలపల్లి రూరల్: గొర్లవీడులో..



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాలతో పాటు, మున్సిపాలిటీ పరిధిలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని ఆజాంనగర్, నందిగామ, నాగారం, దూదేకులపల్లి , రాంపూర్ అటవీ గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ ఘనటనలు జరుగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద స్థానిక పోలీసులతో పాటు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆజాంనగర్, గోర్లవీడు గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓటర్లు ఓటు వేయాడాని బారులుదీరారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సిబ్బంది దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడానికి వీల్‌చైర్లతో పాటు సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి సోమవారం అతడి సొంత గ్రామమైనా గొఅర్లవీడులోని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఓటేసిన అదనపు కలెక్టర్

భూపాలపల్లి అర్బన్: పార్లమెంట్ ఎన్నికల్లో అదనపు కలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్‌నగర్‌లో 79వ పోలింగ్‌స్టేషన్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్యూలైన్‌లో నిల్చొని ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన మాజీ ఎమ్మెల్యే..

భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థి

పార్లమెంట్ ఎన్నికల్లో జై మహాభారత్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎస్‌పీకే సాగర్ జిల్లా కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని 25వ బూత్‌లో ఓటు వేశారు.

గణపురం: మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 68.86శాతం పోలింగ్ నమోదయింది. 32,995 ఓట్లకు గాను 22,723 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోస్తు నిర్వహించారు.

పలిమెల: మారుమూల అటవీ ప్రాంతమైన పలిమెల మండలంలో పార్లమెంట్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం మండలంలో 11 పోలింగ్ బూతులు ఉండగా 78.90శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మండలంలోని 37 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 73.4 శాతం పోలింగ్ జరిగింది. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈ సారి 4.59 పోలింగ్ శాతం పెరిగింది. మండలంలో అత్యధికంగా ఎల్లారెడ్డిపల్లిలో 82.6 పోలింగ్ శాతం నమోదైంది. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ సంపత్‌రావు, పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్‌సింగ్ సందర్శించారు.

టేకుమట్ల: మండలంలో 24 గ్రామాల్లోని 28 పోలింగ్ కేంద్రాల్లో 8076 మంది పురుషులు, 8119 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 73.75 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై గోగికారి ప్రసాద్ భద్రతా చర్యలు చేపట్టారు.



మహదేవపూర్‌లో బారులుదీరిన ఓటర్లు

మహాముత్తారం: మండలంలోని 27 బూతుల్లో 20,516 మంది ఓటర్లకు 15,086 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండలంలో 76శాతం ఓట్లు నమోదు అయ్యినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

కాళేశ్వరం: మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాల్లో 73.59శాతం పోలింగ్ నమోదు అయినట్లు తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్ తెలిపారు. మండలంలో మొత్తం 24,936 మంది ఓటర్లకు 18,350 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. రామగుండం సీపీ శ్రీనివాసులు, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సైలు బందోబస్తును పర్యవేక్షించారు.

కాటారం: మండలంలోని గారెపల్లిలో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30181 ఓటర్లు ఉండగా 20314 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నటు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియను మంత్రి శ్రీధర్‌బాబు, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరిశీలించారు.

రేగొండ/గోరికొత్తపల్లి: మండలాల్లో పార్లమెంట్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు రేగొండ, గోరికొత్తపల్లి తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, వీరభద్రం తెలిపారు. రేగొండ మండలంలో 33,589 మంది ఓటర్లకు గానూ 24,710 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 73.54 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. అలాగే గోరికొత్తపల్లి మండలంలో 16,320 మంది ఓటర్లకు గానూ 11,676 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 71.5 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రవికుమార్ భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల సరళిని సీఐ మల్లేష్‌యాదవ్ పర్యవేక్షించారు.

చిట్యాల: మండలంలోని ఎన్నికలు సజావుగా సాగినట్లు తహసీల్దార్ ఖాజామోహిద్దీన్, ఎంపీడీఓ జయశ్రీ తెలిపారు. పోలింగ్ కేంద్రాలను ఎస్పీ కిరణ్‌ఖరే సందర్శించారు. సీఐ మల్లేష్, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, యండి. షాఖాన్, పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

మల్హర్: మండల పరిధిలో 21935 ఓట్లర్లు నమోదు గాను 15,466 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకోని ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్‌లో బారులుదీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



భూపాలపల్లి అర్బన్: ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



ఓటు వేసిన ఎంపీ అభ్యర్థి సాగర్



ఓటేసిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



కాటారం: ఓటు వేసిన జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్



భూపాలపల్లి రూరల్: ఓటు హక్కు వినియోగించుకున్న వాసుదేవరెడ్డి



రేగొండలో ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి



చిట్యాలబూత్‌లను సందర్శిస్తున్న ఎస్పీ కిరణ్‌ఖారే



కాళేశ్వరం: బందోబస్తు పరిశీలిస్తున్న రామగుండం సీపీ శ్రీనివాసులు



మొగుళ్లపల్లి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సంపత్‌రావు



మొగుళ్లపల్లి: పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు ధీరజ్‌సింగ్



భూపాలపల్లి రూరల్: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



రేగొండ: వృద్ధులను తీసుకొస్తున్న సిబ్బంది



కాళేశ్వరం: దివ్యాంగురాలిని..



భూపాలపల్లి రూరల్: గొర్లవీడులో..



మొగుళ్లపల్లి: చింతలపల్లిలో..



టేకుమట్ల: వృద్ధులను తరలిస్తున్న పోలీసులు



బావుసింగ్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



కాళేశ్వరంలో..



భూపాలపల్లిలో..



భూపాలపల్లి రెస్క్యూ మోడల్ పోలింగ్ స్టేషన్‌లో..



మహాముత్తారం: స్లిప్పలు పంచుతున్న సిబ్బంది



చిట్యాల: ఈవీఏంలను తరలిస్తున్న సిబ్బంది



భూపాలపల్లి అర్బన్: ఈవీఎంలతో వెళ్తున్న సిబ్బంది



మొగుళ్లపల్లిలో..



భూపాలపల్లి అర్బన్: ఓటు హక్కు వినియోగించుకున్న కుటుంబ సభ్యులు



భూపాలపల్లి అర్బన్‌లో..



చిట్యాల: మోడల్ కేంద్రం వద్ద జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి



టేకుమట్ల: ఓటర్లకు మందులు అందజేస్తున్న సిబ్బంది



మొగుళ్లపల్లి: బారులుదీరిన ఓటర్లు



మల్హర్‌లో..

బాధిత కుటుంబాలకు పరామర్శ

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. సంగి నినన్, సంగి లెనిన్, రత్నాకర్, సంగి రవివర్మ, సదానంధం, శ్రీకాంత్, రాజశేఖర్, పవన్, భిక్షపతి, పాల్, మధు. విజయ్, రాజు, అరుణ్, రాజు, విష్ణు, రాజ్‌కుమార్, మహేందర్, వినోద్, వసంత్ ఉన్నారు.

గర్మిళ్లపల్లిలో..

మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గీద లోహిత్‌రెడ్డి నానమ్మ రంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యలను లోహిత్‌రెడ్డి బాల్య మిత్రబృందం సోమవారం పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి రవీందర్, కారుకూరి మారయ్య, భిక్షపతి, గాదం రమేష్, తోడేటి శంకర్, సోమిడి లింగమూర్తి, లైశెట్టి శంకర్, గీద సుమన్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, రఘు, మడిపోజు ఉమా, కొమురయ్య, మహేందర్, నల్లబెల్లి రాజు, మేరుగు రాజు, కృష్ణ, కాసగాని రమేష్, నిడిగొండ సంతోష్, యాంసాని సంతోష్, రాజేందర్ ఉన్నారు.



దుబ్యాలలో పరామర్శిస్తున్న నాయకులు



గర్మిళ్లపల్లిలో..

రైతు ఆత్మహత్య



నారాయణ(ఫైల్)

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల గ్రామానికి చెందిన మచ్చ నారాయణ(60) రైతు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై భవానిసేన్ తెలిపిన వివరాల ప్రకారం.. రైతు నారాయణ మూడెకరాల్లో మిర్చి, పత్తిపంట సాగు చేసి ఆశించిన దిగుబడి రాక అప్పులయ్యాయి. దానికి తోడు ఇటీవల అతడి మనుమరాలు అనారోగ్య కారణాలతో మృతిచెందింది. దీంతో మానసికంగా కుంగిపోయి మనస్తాపానికి గురై సోమవారం తెల్లవారు జామున పురుగులమందు తాగి మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహానికి కుటుంబ సభ్యులకు అందజేశారు.